# మందమర్రి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




**బెల్లంపల్లి,అక్టోబర్ 23(సూర్యరేఖ)**పోలీస్ అమరవీరుల స్మరకోత్సవాలలో భాగంగా మందమర్రి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు,సేవలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాసులు,ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు మందమర్రి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ ఓపెన్ హౌస్ పోలీస్ స్టేషన్లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ,కేసు డైరీలు,హిస్టరీ షీట్స్ ,స్టేషన్ లాకప్, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు,డయల్ 100 వ్యవస్థ పనిచేయు విధానం,పోలీసు వారి ముఖ్య విధులు పోలీస్ యూనిఫాం,ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలు ఇతర అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీసులు రోజువారి విధుల్లో అత్యంత కీలకంగా వ్యవహ రించే కమ్యూనికేషన్ విధానం వివరించి విద్యార్థులచే పోలీస్ కంట్రోల్ రూమ్ చేత మాట్లాడించడం జరిగింది.ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తి వ్యక్తపరుస్తూ పోలీసు వారితో కలిసి పోలీస్ వ్యవస్థ పనితీరు గురించి తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్ టాక్స్ ఏరియాకు పూర్వ పూర్వ వైభవంకు కృషి..




**కౌన్సిలర్ ప్రభాకర్**

**బెల్లంపల్లి,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ అండర్ బ్రిడ్జిని ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో పునః ప్రారంభించేందుకు కృషి చేస్తానని 13వ వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గత కొన్ని ఏండ్లుగా అండర్ బ్రిడ్జి మూసివేయడంతో రాంనగర్,అశోక్ నగర్,కాంటెక్స్ ఏరియా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.తమ దృష్టికి తీసుకొని రావడం జరిగిందని,దీనిపై ఎమ్మెల్యే గడ్డం వినోద్, రైల్వే అధికారులతో ఎన్నోసార్లు మాట్లాడారని,దీనిపై రైల్వే కాంట్రాక్టర్ కి సంప్రదించగా త్వరలోనే బ్రిడ్జి ప్రారంభించేందుకు ముందు జాగ్రత్తగా ఇరువైపులా మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు.త్వరలో మట్టిని తీసేసి రోడ్డు వేయించి ఇస్తామని చెప్పడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్,ఎంఏ సలీం ఇంతియాజ్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు.




**కల్వరీ మినిస్ట్రీస్ ఫౌండేషన్ చైర్మన్ సిస్టర్ షారోన్**

**బెల్లంపల్లి,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** సిస్టర్ షారోన్ జన్మదిన సందర్భంగా కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులకు రూ.50 వేలతో ప్లేట్స్,గ్లాసులు,పెద్ద గోడ ఫ్యాన్స్ పంపిణీ చేశారు.పేద విద్యార్థులకు కల్వరీ మినిస్ట్రీస్ ప్రవీణ్,షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఫౌండేషన్ చైర్మన్ సిస్టర్ షారోన్ స్పష్టం చేశారు.బుధవారం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బెల్లంపల్లి,సోమగూడెం రహదారి మధ్యలోని కల్వరీ మినిస్ట్రీస్ ఫౌండేషన్ చైర్మన్ సిస్టర్ షారోన్ జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థినులకు రూ.50 వేల విలువ గల186 భోజన ప్లేట్లు,186 గ్లాసులు,నాలుగు పెద్ద గోడ ఫ్యాన్లు అందించారు.కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు,ఉపాధ్యాయులతో కలిసి సిస్టర్ షారోన్ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిస్టర్ షారోన్ మాట్లాడుతూ...ఏజెన్సీ మండలమైన కాసిపేటలోని అనేక గ్రామాల్లో పేదలకు తమ వంతుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని,మారుమూల ప్రాంత విద్యార్థుల చదువుల కోసం అనేక సౌకర్యాలు కల్పించామని వివరించారు.విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు కావాల్సిన వస్తువులు అందించిన కల్వరీ మినిస్ట్రీస్ ప్రవీణ్,షారోన్ ఫౌండేషన్ కు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,స్థానిక నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్,మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, తహసీల్దార్ భోజన్న, కాంగ్రెస్ నాయకులు దూడం మహేష్,ముత్తినేని రవి కుమార్,సిద్ధం తిరుపతి,దుర్గం గోపాల్,కస్తూర్బా ప్రిన్సిపాల్ సరిత,కల్వరీ మినిస్ట్రీస్ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాస్,స్థానిక నాయకులు, పలువురు అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్ది రాములు అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం..



**రామయంపేట,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ వాటర్ మెన్ మద్ది రాములు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు అంత్యక్రియలకు తక్షణ సహాయం నిమిత్తం రూ.12 వెలు ఇవ్వడం జరిగింది. ఇట్టి డబ్బులను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి మృతుడి కుటుంబానికి అందచేయడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చేయుతగా నిలిచిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్ తయారీ యూనిట్ ను పరిశీలించిన

**కలెక్టర్ మాను చౌదరి**



**సిద్దిపేట,అక్టోబర్ 23(సూర్యరేఖ)** హుస్నాబాద్ మండలం పోతారం గ్రామంలోని (ఎస్ ) గ్రామ సమైక్య సంఘం అరుంధతి ఎస్ హెచ్ జి కనకతార ప్రసన్న ఇండస్ట్రీస్ ద్వారా తయారు చేస్తున్న నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్,బఫ్ ప్లేట్స్ తయారీ టైలరింగ్ యూనిట్లను పరిశీలిచి ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్ తయారీ బాగుందని అభినందించారు.అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ హాస్టళ్లకు,ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫామ్ లను ఇక్కడ నుండి కుట్టి ఇచ్చామని ఇండస్ట్రీ నిర్వాహకులు కనకతార జిల్లా కలెక్టర్ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మంచి క్వాలిటీతో తయారు చేస్తున్న వస్తువులను టీహబ్ ను సంప్రదించి ప్రత్యేక వెబ్సైట్ను ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ మార్కెటింగ్ చేసుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తానని అన్నారు. యూనిఫార్మ్ కుట్టినందుకు సంబంధిత శాఖల నుంచి రావాల్సిన పెండింగ్ బిల్స్ త్వరగా వచ్చేలా చూస్తానని,అప్పటివరకు అవసరమైన సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈకార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, తాసిల్దార్ రవీందర్,ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి..

**కలెక్టర్ ఎం.మను చౌదరి**



**సిద్దిపేట,అక్టోబర్ 23(సూర్యరేఖ)** జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ,నేషనల్ హైవే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిద్దిపేట సిరిసిల్ల జాతి రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ప్రారంభించి ఇన్ టైమ్ లో భూసేకరణ పూర్తి చెయ్యాలన్నారు.అలాగే మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారిలో మెదక్ సిద్దిపేట మధ్య నిర్మాణం పూర్తికాని ప్రాంతాలలో వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సధానందం,నేషనల్ హైవే ఇఇ బలరామకృష్ణయ్య, సంభంధిత మండలాల తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో వసతుల కల్పనకు కృషి చేస్తా..

**కె.వి.ఆర్.**



**కామారెడ్డి,అక్టోబర్ 23( సూర్యరేఖ)** అంగన్వాడి కేంద్రాల్లో సరియైన వసతుల కల్పానికి కృషి చేస్తానని కామారెడ్డి భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి అన్నారు ఆయన బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గ పరిధిలోని 59 అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో సరియైన వసతులు కల్పనకి కృషి చేస్తానని అన్నారు. గర్భిణీలకు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడీల బాధ్యత అని గుర్తు చేశారు.మహిళా హక్కులు పిల్లల హక్కులు కాపాడడంలో ఎలాంటి తప్పిదాలకు తావిద్దని అన్నారు.అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

# ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలి





**జిల్లా కలెక్టర్ మనో చౌదరి**

**సిద్దిపేట,అక్టోబర్ 23(సూర్యరేఖ)** హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ,జెడ్పి బాలికల హైస్కూల్లను జిల్లా కలెక్టర్ మనో చౌదరి బుధవారం సందర్శించారు.ఈ మేరకు సైన్స్ ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రయోగాత్మక విద్య బోధన ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించవచ్చని, నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ లలో అన్ని అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వాటిని ఉపయోగించి పాఠ్యాంశాలకు అనుగుణంగా ప్రయోగాత్మ కంగా హైస్కూల్ విద్యార్థులకు బోధన చేయాలని బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డికి సూచించారు. బాలికల జెడ్పి ఉన్నత పాఠశాలలో ల్యాబ్ త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్ రవీందర్,తదితరులు ఉన్నారు.

# కొల్చారం మండలంలో ప్రజల మన్ననలు పొందుతున్న మన్నే సాయిచరణ్






**కొల్చారం,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** అతి చిన్న వయసులో నిరుపేదలకు అండగా.. నిలుస్తూ మండలానికి..ఆదర్శ యువకునిగా..పేరు తెచ్చుకుంటున్న..కొల్చారం మండలం సంగయ్య పేట గ్రామానికి చెందిన మన్నే సాయిచరణ్.. ఆయన చేస్తున్న ఆర్థిక సహాయాలు..కొల్చారం మండలానికి నిదర్శనం..ఆపద వచ్చిందంటే చాలు దేవుడిలా ప్రత్యేక్ష్యం ఐతుండు.నకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తుండు.అతడు ఎవరు కాదు మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగయిపేట గ్రామానికి చెందిన ఎంఎస్ ఆర్ యువసేన అధ్యక్షుడు మన్నే సాయి చరణ్.నేటి రోజుల్లో రక్త సంబంధికులు,పేగు బంధం ఉన్న వాళ్లే ఆపద వస్తే ఆమడ దూరం వెళ్తున్నారుఅలాంటిది ఓ మానవ సంబంధంతో సాయి చరణ్ సేవ కార్యక్రమల్లో దూసుపోతున్నాడు. ఆపదలో ఎవరు ఉన్న సరే నెనున్నాని భుజం తట్టి భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం చేస్తున్నాడు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఓవైపు,ఆపదలో ఉన్నవారిని మరో వైపు ఆదుకుంటూ వారిలో మనోధైర్యం కల్పిస్తున్నాడు. సంగయిపేట గ్రామానికి చెందిన లాంబడి సుభాష్ మృతి చెందగా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించాడు.మన్నే సాయి చరణ్.అలాగే రంగంపేట లో శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ కోసం



రూ.1 లక్ష 11 వేల 111 నూట పదకొండు విరాళం ప్రకటించాడు.ఎలా చెప్పుకుంటు పోతే ఇటీవల శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట కోసం రంగంపేట, పొత్తంశెట్టిపల్లి, అప్పాజీపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో రూ.50 వేల చొప్పున ఇచ్చాడు.ఆపదలో ఉండి



సాయి చరణ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందుకున్న నీరు పేదలు నిండు మనస్సుతో ఆ నవ యువకుడు సాయి చరణ్ ను దివిస్తున్నారు.ఆయుఆరోగ్యాలతో అష్ట అశ్వర్యాల తో తులతూగలని భవిష్యత్తులో మరెన్నో సేవ కార్యక్రమలు చేసి పేదల బతుకుల్లో దీపంమై వెలగలని ఆశిస్తున్నారు.

## డ్రిప్పు పైపులు తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు..



**నిజాంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** నస్కల్ గ్రామంలో బుధవారం ఉదయం డ్రిప్పు పైపులు దగ్ధం చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నస్కల్ గ్రామానికి చెందిన పాగాల నగేష్ యాదవ్ గల వ్యవసాయ భూమిలో డ్రిప్పు ఒక దగ్గర జమ చేసి భద్రపరచుకోవడం జరిగింది.అ డ్రిప్ పైపులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు రైతు నగేష్ యాదవ్ తెలిపారు. ఇదివరకు తన సొంత ట్రాన్స్ఫారం హ్యాండిల్, పత్తులు,నమస్కారం మెటీరియల్ ధ్వంసం చేశారని తెలిపారు.నేటి రోజు ఈ డ్రిప్ పైపులు తగలబెట్టారని తెలిపారు.దాదాపు రూ.50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు రైతు నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ముళ్ళ పొదలను తొలగించేది ఎప్పుడు.?



**నిజాంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రం నుండి రజాక్ పల్లి గ్రామంకు వెళ్లే ప్రధాన రహదారి అయినటువంటి గడిం చెరువు కట్ట పైన ఇరువైపులా ముళ్ళ పొదల చెట్లు ఉండడంతో ప్రయాణికులకు,వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ రోడ్డు వెంబడి నిత్యం రోడ్డు వెంబడి ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకున్న వారే కరువయ్యారని ఇరు గ్రామాల ప్రజలు అరోపిస్తున్నారు.రోడ్డు వెంబడి వెళు న్నప్పుడు ఎదురెదురుగా వస్తున్న సమయంలో మూల మలుపుల వద్ద ముళ్ల చెట్లు కనిపియ్యకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ముళ్లపోదల చెట్లను తొలగించేలా చూడాలని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## మత్స్య కారుల సమస్యలు అసెంబ్లీలో చర్చిస్తా ..

**ఎమ్మెల్యే కె.వి.ఆర్.**



**కామారెడ్డి,అక్టోబర్ 23(సూర్యరేఖ)** మత్స్య కారుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు.కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూరు మండలం జంగంపల్లి పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ... పార్టీల అతీతంగా గ్రామస్తులు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మృత్యు పరీక్షలమిక సంఘం జిల్లా అధ్యక్షుడు గందెం సత్యనారాయణ,గ్రామ అధ్యక్షుడు బుచ్చి సతీష్ కుమార్,గంగపుత్ర సంఘం గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ,జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేసిన

**మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**



సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిష్టాపురం నరసయ్య కుటుంబ సభ్యులకు మాజీ ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ సహకారంతో బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుండి మంజూరైన రూ.2 లక్షల చెక్కును మృతుని భార్య ఆకవ్వకు గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీలవర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిస్కా అమరేందర్, రాష్ట్ర ఎన్ఆర్ఈజీఎస్ సభ్యురాలు కోలా సద్గుణ రవి,సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ దశరథం, ఉపసర్పంచ్ నాగరాజు,నాయకులు లగిశెట్టి కనకయ్య,అహ్మద్,గ్రామ కమిటీ అధ్యక్షుడు సాగర్, సంపత్,లింగం,శేఖర్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.


## రాయికోడ్ మండలంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కప్పును అందజేసిన

**మైనార్టీ యువ నాయకుడు మక్షుద్**





**అందోల్,అక్టోబర్ 23(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో విన్నరుగా రాయికోడ్ మండల జట్టుకు రూ.44,444, రన్నరు విజేతగా రేగోడు మండల టీంకు రూ.33333 వేలను రాయికోడ్ మండలం మైనార్టీ యువ నాయకుడు మక్సుద్ చేతుల మీద కప్పులను అందించడం జరిగింది.ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి అన్నదానం,ఆర్థికంగా సహాయం అందించినందుకు క్రికెట్ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు, అలాగే మక్సుద్ మాట్లాడుతూ. ఆటలు ఆడడం వల్ల మానసికంగా ఉల్లాసానికి ఎంత దోహదపడతాయని, ప్రతి ఒక్క యువకులు ఆటల్లో మంచి ప్రతిభ కనబరిచి రాయికోడ్ మండలాన్నికి రాష్ట్రస్థాయిలో తీసుకెళ్లి మంచి పేరు తేవాలని సూచించారు ఇలాంటి క్రీడలు ఎప్పుడు జరిగిన గాని ఏ ఒక్క సహాయం కావాలన్నా నాకు తోచిన సహాయాన్ని అందించడానికి నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల క్రికెట్ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు భారీగా పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగ మంచు..



**నిజాంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బుధవారం పొగ మంచు కమ్మేసింది.ఉదయం 8 కావస్తున్న మంచు తెరలు తొలగిపోలేదు.దీంతో ఉదయం వెళ్లే రైతులు కూలీలు వాహనదారులు అవస్థలు పడ్డారు.పొగ మంచు కప్పుక పోవడంతో వాహనదారులు పార్కింగ్ లైట్లు వేసుకొని వెళ్లడం జరిగింది.ఈ చలికాలం మొట్టమొదటిగా మంచి కురవడం ఇదే మొదటిసారి కావడం విశేషం..

# అభివృద్ధి పనులకు సహకరిస్తాం..



కోసికె ఐలయ్య,రామావత్ కళ్యాణ్ నాయక్



**తుర్కయంజాల్,అక్టోబర్ 23(సూర్యరేఖ)** మున్సిపాలిటీలోని 22వ వార్డు,23 వ వార్డు కమ్మగూడ,లక్ష్మీనగర్ కాలనీ,నుండి వివిధ కాలనీలకు వెళ్ళుటకు మెయిన్ రోడ్డు వెడల్పు తక్కువ ఉండటం వలన స్కూల్ బస్సులు, ఆటోలు, పాదచార్యులు వెళ్లేటప్పుడు ఎంతో ఇబ్బంది పడేవారు.పది సంవత్సరాల నుండి పడుతున్న ఇబ్బందులను బుధవారం అక్కడున్న స్థానిక కౌన్సిలర్లు కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య,రామవత్ కళ్యాణ్ నాయక్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్,మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి సహకారంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే అధికారులు సీసీ రోడ్డు వెడల్పు వేయించడానికి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.బిక్షపతి,నక్క శేఖర్ యాదవ్, రామావత్ లాలునాయక్,దస్రు నాయక్,వేముల శంకర్,పాండు నాయక్,సభావాట్ లక్ష్మణ్ నాయక్, చందు నాయక్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పుట్టి సందీప్..



**రామాయంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో అకస్మాత్తుగా పిట్స్ వచ్చి మృతి చెందిన పరుపుగళ్ల సత్యనారాయణ మరణించిన విషయం తెలుసుకున్న పుట్టి సందీప్ రూ.5 వెలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మృతి చెందిన బాధిత కుటుంబానికి తాము అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులుమ్యతారి కిషన్ సంజు, ముతుర్గల్ల రాజయ్య,పలకునర్ మోహన్,మద్దూరి భాను, కూర నరేష్,పోచయ్య,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు..




**చేగుంట,అక్టోబర్ 23(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం,లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో బుధవారం క్యాన్సర్ వారోత్సవాల్లో భాగంగా చేగుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేశ్వర్ పిల్లలకు క్యాన్సర్ ఎలా వస్తుంది.మానవ జీవితంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.వాటి లక్షణాలను ఎలా గుర్తించాలి అని పిల్లలకు చాలా చక్కగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ రామచంద్రం ట్రెజరర్ న్యాలపల్లి సతీష్, డిస్టిక్ చైర్మన్ ఆకుల సుఖేందర్,ఫాస్ట్ ప్రెసిడెంట్ వరిగంటి నాగరాజ్,స్వర్గం సిద్ధి రాములు, సభ్యులు డాక్టర్ జ్ఞానేశ్వర్, సూర్యప్రకాశ్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రమోద్ కుమార్,లెక్చరర్లు నర్సింలు, ఫర్జానా,బాలయ్య,నీరజ,లక్ష్మణ్,శ్యాంసుందర్, స్వర్ణలత,పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పుస్తె మట్టలు..



**చేగుంట,అక్టోబర్23 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణంలోని చాకలి సాధుల్ల కుమారుడు వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు సతీష్ వధూవరులను కుటుంబ సభ్యులను కలిసి పుస్తెమట్టలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,సంద్రుగు రాజు, సంద్రుగు వెంకటేష్, చాకలి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం చుట్టూ గోడ ఏర్పాటు తగదు

**రాజేంద్రనగర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంబేద్కర్ జయంతి కమిటీ మాజీ చైర్మన్ పంపాల రాజు**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 23** ప్రజా సమస్యలను తెలిపేందుకు ప్రజల గోడును వినిపించేందుకు నగరంలోని అత్యంత పొడవైన మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎంతోమంది వస్తారని అలాంటి విగ్రహం చుట్టూ సుందరీకరణ పేరుతో ప్రభుత్వం ప్రహరీ గోడను నిర్మించడం తగదని రాజేంద్రనగర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంబేద్కర్ జయంతి కమిటీ మాజీ చైర్మన్ పంపాల రాజు అన్నారు.గోడ నిర్మాణం ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పంపాల రాజు మాట్లాడుతూ... అంబేద్కర్ జయంతి,వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళు లర్పించే ప్రజలు ప్రభుత్వంపై తమ నిరసనను తెలియజేయ డానికి ఆయన విగ్రహాన్నే వేదికగా చేసుకుంటున్నారన్నారు.ఈ విగ్రహానికి పలుమార్లు క్షీరాభిషేకం చేయడం జరుగుతుందని అన్నారు. అటువంటి విగ్రహం చుట్టూ ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం ఏడడుగుల గోడ నిర్మించడం తగదన్నారు. ఆ విగ్రహం వద్దకు చేరి నిరసన తెలిపేందుకు అవకాశం లేకుండా గోడతో చక్రబంధం వేస్తుందని,ఈ పోకడలపై మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచనను వెనక్కు తీసుకోవాలని,లేని ఎడల రాష్ట్రంలో జరిగే తీవ్ర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్





**రాజేంద్రనగర్,అక్టోబర్ 23** మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మజ్జిగ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాలరాజ్ లు అనారోగ్యంతో ఉండడంతో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ముదిరాజ్ వారిని పరామర్శించారు.వారి ఆరోగ్య స్థితిని తెలుసుకునేందుకు వారి ఇంటికి వెళ్లి కాసేపు మాట్లాడారు. ఆరోగ్యం కుదుటపడే వరకు జాగ్రత్తగా ఉండాలని వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే నాయకులను పార్టీ ఆదుకుంటుందని వారికి అన్ని విషయాలలో మద్దతుగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్,డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ,సీనియర్ నాయకులు మజ్జిగ విజయ్ కుమార్,గోల్కొండ రాజ్ కుమార్,రవీందర్,శ్రీశైలం, రాజిరెడ్డి, అశోక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## యాదిరెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి





**రాజేంద్రనగర్,అక్టోబర్ 23** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదిరెడ్డి నూతన గృహప్రవేశానికి బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి యాదిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.కార్తీక్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ, మైసిరెడ్డి, అరుణ్ ముదిరాజ్,రాఘవేందర్ యాదవ్, వెంకటరమణ, మహేష్ గౌడ్,ఎల్ రాజు,అంజి,శ్రీకాంత్ రెడ్డి,కార్తీక్,అశోక్ కుమార్ నాయుడు,క్రాంతి,భాస్కర్, రాజు, ధనుంజయ,పెద్ద సంఖ్యలు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..



**రామయంపేట,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మద్ది రాములు కాట్రియాల గ్రామ పంచాయతీ వాటర్ మ్యాన్ గా పనిచేస్తూ మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మృతి చెందిన బాధిత కుటుంబానికి తాము అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్,మాజీ ఉప సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా,శ్రీశైలం రెడ్డి,బిక్షపతి,సాయి రెడ్డి,కొప్పుల రాజయ్య,చందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీలింగాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**రామాయంపేట,అక్టోబర్ 22(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పంచాయతి సెక్రటరీ పద్మ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని రైతుల అమ్మాలని బయట దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గయ్య,గ్రామ అధ్యక్షుడు మానెగల రామ కృష్ణయ్య,మాజీ సర్పంచ్ పంబల్ల జ్యోతి శ్రీనివాస్,ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టేకుమట్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానప్పగారి నర్సా రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్లు బానప్పగారి నవీన్ రెడ్డి,గ్రామ పెద్దలు,రైతులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ధర్మారంలో ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర ట్రైనీ అధికారులు..



**రామాయంపేట,అక్టోబర్ 23(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో అఖిలభారత సర్వీస్ల అధికారులు కేంద్ర సర్వీసుల అధికారుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.వైద్యాధికారి ఆస్పత్రి సిబ్బంది వసతుల గురించి తెలుసుకోవడం జరిగింది.అలాగే ఆసుపత్రిలో అన్ని రిజిస్టర్లను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ కార్యక్రమాలు అమలు అవగాహన గురించి సిబ్బందితో చర్చించడం జరిగింది.తదుపరి మహిళా సంఘాల ప్రతినిధులు ఐకెపి సిబ్బందితో రుణాల గురించి వినియోగం తీరు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్ ఎల్లయ్య, మండల ఎంపీడీవో షాజోద్దిన్,మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంఆకస్మికంగా తనిఖీ..

**టెస్కాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 23(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘన్ని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆకస్మికముగా తనిఖీ చేసి రుణమాఫీ ఖాతాలను,ఫర్టిలైజర్స్ స్టాక్స్ ను పరిశీలించి తగు చూచనలు చేసినారు.ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన గోడౌన్ బిల్డింగ్ ను సందర్శించి పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డిని సొసైటీ పనితిరు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఋణ మాఫీ అయిన రైతులకు తొందరలోనే మళ్ళీ రుణాలు అందజేయవలెనని రైతులకు ఎరువులు పి.ఓ.యస్ మిషన్ ద్వారానే అమ్మకం జరపాలని సూచించారు.ఎరువుల నిలువలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు.అలాగే నూతన రైతు రుణాలు (క్రాప లోన్ ) మంజూరు చేయాలని,చైర్మన్ రాజేందర్ రెడ్డికి సూచించారు.ఈ సమావేశంలో తుర్కయంజాల్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి,లక్ష్మ రెడ్డి,యాచారం సీఈఓ నాగరాజు,తదితరులు ఉన్నారు.

